# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి : కలెక్టర్



ఫిర్యాదులను తీసుకుంటున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్, జూలై 7, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### నారాయణపేటలో..



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 7 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్‌లు మండలంలో మధ్యాహ్నభోజనం తనిఖీ చేయాలని , మండలంలో రివ్యూ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు

**గద్వాలటౌన్, జూలై 7, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించడమే ప్రభుత్వలక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడికాలువకు ఎమ్మెల్యే చేతులమీదుగా కృష్ణమ్మ తల్లికి పూజలు నిర్వహించి నీటి విడుదల చేశారు.



స్విచ్ ఆన్ చేసి నీటిని వదులుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ర్యాలంపాడు రిజర్వాయర్ పంప్‌హౌస్‌ను ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించడం జరిగిందన్నారు. రైతులు సమన్వయంతో నీటిని వృధాచేయకుండా వినియోగించుకోవాలి అని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంటూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, చేయడం వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు . అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావడం జరుగుతుందనీ కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగా ఈ సంవత్సరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, సంగాల నర్సింహులు, తిమ్మప్ప, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పహరీగోడ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## గిరిజన పేదలకు
# సొంత గృహ కల...

- గిరిజనుల ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ పథకం
- ఇందిరమ్మ పథకం ద్వారా 536 చెంచు కుటుంబాలకు ఇండ్లు
- రాష్ట్రవ్యాప్తంగా చెంచు గిరిజనులకు అదనంగా 27వేల ఇందిరమ్మ ఇండ్లు
- ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు భద్రతా భావం,
- అర్హులందరికీ ఇండ్లు ఇవ్వడమే మా లక్ష్యం
- తెలంగాణకు వచ్చే జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకొనేది లేదు...
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 7 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆదివాసి గిరిజన పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అచ్చంపేట, కొల్లాపూర్, నియోజకవర్గాల పరిధిలోని అమ్రాబాద్ మండలం, మననూరు, మాచారం, అచ్చంపేట మండలం అక్కారం, చందాపూర్, పులి తీగల బండ, అయినోలు, చౌటపల్లి, గుంపన్పల్లి, లింగాల మండలం లింగాల, అప్పయ్యపల్లి, ఎర్ర పెంట, పద్మన్ పల్లి, వడ్డీ రాయవరం, దారారం, సురాపూర్, బల్మూరు మండలం, బిల్లాకాల్, ఆంబగిరి, చెంచుగూడెం, బల్మూర్, పదర మండలం పెట్రాల్ చేను, చిట్లం కుంట, వంకేశ్వరం, మద్దిమడుగు, పల్లెట్ర్ పెంట, కొల్లాపూర్ నియోజక వర్గంలోని నార్లాపూరు, అమరగిరి, మొలచింతలపల్లి, పెద్దకొత్తపల్లి యాపట్ల దేదినోనిపల్లి, మారేడుమాన్ దిన్నే, మరికల్ గ్రామాల్లో నివసించే 536 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని మంత్రి అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని, వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)లో పరిధిలోని 21 నియోజక వర్గాలలో విడతలవారీగా 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతాయని, నేరుగా లబ్ధిదారుల ఖాతాలో విడుదల చేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో నిర్మించే ఈ ఇండ్లు సామాన్య ప్రజల ఆర్థిక భద్రతకు, గౌరవప్రదమైన జీవనానికి బలం అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిర్మాణ సంబంధిత సదుపాయాలు, మరియు మౌళిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తోందని తెలిపారు. ఈ పథకం వల్ల పేదవారిలో భద్రతా భావం పెరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిజంగా సామాజిక న్యాయం సాధించే దిశగా ఒక గొప్ప ముందడుగని తెలిపారు. ఇది ఇందిరమ్మ ప్రభుత్వమని, ఇండ్లు కట్టుకోవాలనే ఆడబిడ్డల చిరకాల కోరికని ఇందిరమ్మ ఇండ్ల రూపంలో ప్రభుత్వం తీరుస్తుందన్నారు. ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలు అందజేయం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విడతలో ఇండ్లు రాలేదని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడవద్దని, రాబోయే రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కేవలం ప్రకటనలకి పరిమితమైందని, పేదవానికి ఎటువంటి లబ్ది చేకూరలేదని అన్నారు, ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. ప్రతి ఏడాదికి ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అదనంగా మరో 1500 ఇండ్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5విడతల్లో డబ్బు నేరుగా లబ్ధిదారులకు అందజేస్తామని, మొదటిగా బేస్మెంట్ స్థాయిలో లక్షరూపాయలు, రూఫ్ లెవల్‌స్థాయికి మరో లక్షరూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండులక్షల రూపాయలు, గృహప్రవేశం నాటికి లక్ష రూపాయల చొప్పున మొత్తం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దక్షిణ తెలంగాణ జిల్లాలకు తాగునీరు, సాగునీరు పుష్కలంగా అందించేందుకు గోదావరి జిల్లాలను తేవాలని ప్రాజెక్టులు మొదలుపెడితే, గత ప్రభుత్వం ధన దాహానికి ప్రత్యేకంగా కాళేశ్వరంతో అవినీతికి పాల్పడ్డారని మంత్రి గత ప్రభుత్వంపై విమర్శించారు. కృష్ణాజలాల్లో తెలంగాణ –మిగతా4లో..



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి

# పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

- సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మోఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 7 ప్రభాతవార్త:** మన పల్లెలను మనమే అభివృద్ధి చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి అన్నారు. రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో రూ.22 లక్షలతో అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో రూ.38 లక్షలతో పిఎసిఎస్ నిధుల నుంచి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగపూర్, రేవల్లి మండల కేంద్రాల్లో నిర్మించిన దుకాణ సముదాయాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ లోడే రఘు, మండల తహసిల్దార్ లక్ష్మిదేవి, ఎంపీడీవో నరసింహ, ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శీలారెడ్డి, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, సురేష్ గౌడ్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...**


తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గోపాల్‌పేట మండలం బుద్ధారం గండి వద్దగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేను విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో టిజిఇడబ్ల్యుఐడిసి ఈ.రామచంద్రం, డి.వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించాలి**

విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే తూడి మోఘారెడ్డి సూచించారు. వనపర్తి మహిళా డిగ్రీ కళాశాలలో రూ.40 లక్షలతో చేపట్టే సెమినార్ హాల్, రహదారితో పాటు పలు మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఒకేరోజు ఇద్దరి
# యువతులు మిస్సింగ్

**జడ్చర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**



దీవెన




వనజ

**జడ్చుర్ల, జూలై 7 ప్రభాతవార్త:** జడ్చుర్లకు చెందిన ఇద్దరు అమ్మాయిలు మిస్సింగ్ అయిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు బురెడ్డిపల్లి పరిధిలోని బృందావన కాలనీకి చెందిన దీవెన అనే యువతి శంషాబాద్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. విధులు నిర్వహించేందుకుగాను ఆదివారం సాయంత్రం జడ్చుర్ల బస్టాండ్‌లో షాద్‌నగర్ వెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఎక్కించారు. తీరా చేరుకోవాల్సిన సమయానికి ఆ ప్రాంతానికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులందరికీ సమాచారం అందించిన ఎక్కడికి రాలేదని తెలుసుకున్నారు. దీంతో కుటుంబ సభ్యులు జడ్చుర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా జడ్చుర్లలోని గౌరీ శంకర్ కాలనీకి చెందిన వనజ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఇంటికి చేరుకుని చూడగా ఇంట్లో తమ బిడ్డ వనజ కనిపించలేదని, చుట్టుపక్కల వారితో పాటు బంధుమిత్రులను కుటుంబ సభ్యులు సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఆచూకీ కనిపించక పోవడంతో పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. జడ్చుర్ల పట్టణంలో ఇద్దరు అమ్మాయిలు వేరు వేరు ప్రాంతాల నుంచి మిస్సింగ్ కావడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరూ అమ్మాయిలు ఒకేరోజు మిస్సింగ్ కావడంతో జడ్చుర్ల నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రాజెక్టులకు
# కొనసాగుతున్న వరద

- జూరాలకు 1,12,000క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 12గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- 190 టీఎంసీలకు చేరుకున్న శ్రీశైలం డ్యాం



జూరాల డ్యాం నుంచి విడుదలవుతున్న నీరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై7, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. కర్ణాటక సహా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాల వల్ల కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నది. కర్ణాటకలో దీనిపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఆలమట్టి, నారాయణ్‌పూర్ ప్రాజెక్టులు గరిష్ఠ నీటిమట్టానికి చేరుకున్నాయి. ఇటీవలే వాటి గేట్లను ఎత్తివేయడంతో భారీ –మిగతా4లో..

# పదేండ్లు ఉద్యోగాలు ఇవ్వలే..

- పాలమూరు విద్యార్థులు నెంబర్ వన్‌గా ఎదగాలి
- సమయం వృధా చేయకండి
- త్వరలో రెవెన్యూ, పోలీసు శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్లు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 7 ప్రభాతవార్త:** భవిష్యత్తు బాగు కోసం ఎవరూ సమయం వృధా చేయకండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు 75 రోజుల పాటు స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత ప్రత్యేక ఉచిత కోచింగ్ పొందిన వారికి ఎమ్మెల్యే స్టడీ మెటీరియల్స్‌ను క్యాంపు కార్యాలయంలో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన వెంటనే మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పం తీసుకున్నానని అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎందరో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్‌లలో ఉన్నత స్థానంలో నిలిచారని, మీరు కూడా వారి అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. ఇప్పటికే టెట్ డిఎస్సీ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ఇచ్చామని, వారందరూ మంచి ఫలితాలు సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదని, ఇప్పుడు మనం ఉద్యోగాలు ఇస్తుంటే కోర్టులో కేసులు వేస్తున్నారని, గ్రూప్ వన్ కూడా వారు చేసిన నిర్వాకం కారణంగా కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామని, కానీ గత ప్రభుత్వం అలసత్వం వల్ల ఏ ఒక్క ఆశయం నెరవేరలేదని వాపోయారు. చదువు మనలను నిలబెట్టి, మంచి జీవితాన్ని ఇస్తుందన్నారు. ఎప్పటికీ చదువుకు ఎక్స్పైరీ ఉండదనీ అన్నారు. నోటిఫికేషన్లు వచ్చేంతవరకు వేచి చూడకుండా ముందుగానే పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, ఇది పోటీ ప్రపంచం అనే విషయాన్ని ఎవరూ మరచిపోరాదని, ఒక్క ఉద్యోగానికి వేల సంఖ్యలో పోటీదారులు ఉంటారని వారందరిని అధిగమించి మీరు ఉద్యోగం సాధించాలన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే జీవితంలో స్థరపడ్డట్లు కాదని, త్వరలో రెవెన్యూ, పోలీసు శాఖలో ఉద్యోగాలు భారీగా వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ శాఖల్లో ఎక్కడ ఖాళీలు ఉన్నా, నోటిఫికేషన్ల ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు సెక్టార్‌లో సైతం ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో కోచింగ్ పొందిన మీరందరూ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నానియాదవ్, సిజె బెనహార్, మాజీ కౌన్సిలర్ అంజద్ పాల్గొన్నారు.




ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విద్యార్థులు

## హసన్ హుస్సేన్, ఫాతిమాబి

## పీర్లకు దట్టి సమర్పించిన మాజీ ఎమ్మెల్యే

**అమరచింత జూలై 7, (ప్రభాతవార్త):** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మొహరం పండుగ సందర్భంగా సోమవారం చివరి రోజున మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి అమరచింత లో పెద్ద పీర్ల మజీద్ దగ్గర హసన్ హుస్సేన్, ఫాతిమాబి పీర్లకు పట్టణంలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మసీదుల ప్రత్యేక ప్రార్థన నిర్వహించి దట్టి సమర్పించారు. మొహరం వేడుకలు ప్రజలు కుల మతాలకతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అలాగే పెద్ద పీర్లను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అక్కల నరసింహులు గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, రమేష్ ముదిరాజ్, ఆత్మకూర్ మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎస్ ఏ రాజు, టీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, షఫీర్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్, మాజీ కౌన్సిలర్, లెనిన్, శన్వాజ్ ఖాన్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



అమరచింతలో పెద్ద పీర్లకు దట్టి సమర్పించుకున్న మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజ

**జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు**

**దేవరకద్ర, జూలై 7 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ప్లానింగ్ వేసి, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పేద వాడి సొంతింటి కలను సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్ సహకారంతో, కౌకుంట్ల మండల నాయకుల ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులు యిన గుడిసె పార్వతమ్మ, గోరేపాక జయమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్ ఇచ్చి, పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, మండల ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కురవకొండన్న, బంటు నాగన్న, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, కౌకుంట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభు, కాంగ్రెస్ నాయకులు గాండ్ల రమేష్, కౌకుంట్ల మైనార్టీ అధ్యక్షుడు నజీర్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు**

**వనపర్తి, జూలై 7 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ధ్వజమెత్తిన బిఆర్ఎస్ నాయకులు**

**పెబ్బేరు, జూలై 7 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఒకటో వార్డులో క్రెమ్మ గుడిలో టెంకాయ కొట్టి బిఆర్ఎస్ నాయకులు ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రతి వార్డులో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన సిసి రోడ్లు వేస్తున్నారని అంతేగాని ఎన్నికల ముందు ఇచ్చిన 6000 పింఛన్‌గాని, నిరుద్యోగ భృతి, దళిత బంధు, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి తులం బంగారం, ఇస్తామని చెప్పి హామీలను నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దిలీప్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్, మాజి వైస్ చైర్మన్ కర్రే స్వామి, నాయకులు చిన్న ఎల్లారెడ్డి, శేఖర్ గౌడ్, సోప్పరి బీసుపల్లి, వేణుయాదవ్, సంతోష్, గోనేల సహదేవుడు, రాము, రాములు, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకేంద్రంలో అడ్మిషన్స్ ప్రారంభం

**బాల కేంద్ర సూపరింటెండెంట్ మైపాల్ రెడ్డి**

**నారాయణపేట టౌన్, జూలై 7 ప్రభాతవార్త :** 2025,2026 సంవత్సరానికి గాను పేట బాల కేంద్రంలో కళాంశాలు నేర్చుకునేందుకు 5 సంవత్సరాలనుండి 16 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుండి 7గంలవరకు సితార్,తబలా, గాత్రం, నృత్యం వివిధ కళాంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.20లు ఓసి, బిసిలకు రూ. 50లు అడ్మిషన్ ఫీజు చెల్లించి ఆసక్తి గల విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## ఉద్యమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్**

వనపర్తి, జూలై 7 ప్రభాతవార్త : ఆరోగ్యశ్రీకి మార్గదర్శి, వికలాంగుల పెన్షన్ సూత్రధారి ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, తీన్మార్ మల్లన్న జిల్లా అధ్యక్షుడు విజయ్, సోమవారం ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలపడానికి సికింద్రాబాద్ పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ వనపర్తిలోని అఖిలపక్ష ఐక్యవేదికకు సంఘీభావం తెలిపారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నా దగ్గరకు రండి అని ఆప్యాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్, కృష్ణయ్య, రాము, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**ఉప్పునుంతల, జూలై 7 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు క్రీడ దుస్తులను, ఖోఖో, వాలీబాల్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. వెల్టూర్ గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ గున్నళమోని లింగమయ్య యాదవ్ సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులు 40మందికి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాకారులకు డ్రెస్ కోడ్ ఇన్ అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన దాత మాజీ సర్పంచ్ గున్నమోని లింగమయ్య యాదవ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం రవి శేఖర్, రేషన్ డీలర్ బూసిరాజు మల్లయ్య, మాజీ సర్పంచ్ రాగి వేణుగోపాల్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, కందుల శ్రీనివాస్ రెడ్డి, గోష్క బలరాజు, పొనగంటి బాల్ రెడ్డి, యువజన సంఘం నాయకులు గుద్దటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి.. తమ గ్రామంలో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించే సౌకర్యంలో తమ భాగస్వామ్యం ఎల్లప్పుడు ఉంటుందని క్రీడా డ్రెస్సులను అందజేసిన దాత మాజీ సర్పంచ్ లింగమయ్య యాదవ్ పేర్కొన్నారు.




వెల్టూర్ హైస్కూల్‌లో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

# జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిపై కలెక్టర్‌కు పిర్యాదు

**గద్వాల టౌన్ , జూలై 7, ప్రభాత వార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునందపై అంగన్వాడీ టీచర్లు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద అనుచితంగా ప్రవర్తించిన ఘటనలు అంగన్వాడి వర్కర్లను తీవ్రంగా కలవరపరిచిందనీ , ఉద్యోగ బాధ్యతల్లో ఉన్న టీచర్ల పై ఆమె బూతు మాటలతో దూషించిందని, హేళన చేశారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో బాధిత అంగన్వాడీ టీచర్లు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మేము బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నా.. మాపై అధికారిణి సునంద మాతో వ్యవహరిస్తున్న తీరు అసహనంగా మారిందని, ఆమె తీరుతో మనస్ఫూర్తిగా పని చేయలేకపోతున్నామన్నారు. ఒక బాధిత అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ బైటికి చెప్పలేని విధంగా ఆమె మాట్లాడుతుందని కంటతడి పెట్టుకుంది. అంగన్వాడీ ఉద్యోగం వదిలేస్తామన్న స్థితికి చేరుకున్నాం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారి సునంద మాటల తీరుతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నామని వారు వాపోయారు. తమకు న్యాయం చేయాలని, వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. మహిళా ఉద్యోగుల పై ఈ విధమైన ప్రవర్తన ఎంతగానో కలవరపెడుతోందని, అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్వాడీ టీచర్ల అధ్యక్షురాలు ఉప్పేరు ఇందిరా, పద్మ, చిట్టెమ్మ, శోభ, వాసంతి, సునీత, ఆదిలక్ష్మీ ్మ , శైలజ, భారతి, లక్ష్మీ ్మదేవి, మహేశ్వరి, శ్రీలత, రజిత తదితర అంగన్వాడీ కార్యర్తలు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలం దగ్గర మాట్లాడుతున్న అంగన్వాడీ టీచర్లు



ఎమ్మెల్యే సమక్షంలో కలెక్టర్ కు పిర్యాదు చేస్తున్న అంగన్వాడీ టీచర్లు

# అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ హరీష్ రావు

**కాలేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల అవినీతిలో ప్రధాన కారకుడు కేసిఆర్ : దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర, జూలై 7 ప్రభాతవార్త:** అబద్దాలను గోబెల్స్ కు మించి ప్రచారం చేయడం మాజీమంత్రి హరీష్ రావు కు అలవాటయిందని, అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ హరీష్‌రావు అని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పదేళ్లలో మీరు చేసిన తప్పులు, దుర్మార్గాలకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, మేడిగడ్డ, కల్వకుర్తి, అంటూ ఇప్పటికే రైతులను మోసం చేయాలని చూడడం దుర్మార్గం అన్నారు. ఫిగాచి ప్రమాదంలో 42 మంది చనిపోతే ప్రతిపక్ష నేతగా కేసీఆర్ కనీసం బాధిత కుటుంబాలకు సానుభూతి తెలుపలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందన్నారు. అన్నారం, సుందిళ బ్యారేజీలు కూడా ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలోనే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పోతిరెడ్డిపాడు, కెపాసిటీ ఏపీ ప్రభుత్వం రెండింతలకు మించి 88 వేల క్యూసెక్కులకు పెంచుకున్నది రాయలసీమ లిఫ్ట్ స్కీం ముచ్చుమర్రి నుంచి రోజుకు దాదాపు 8 నుంచి 10 టిఎంసిల నీటిని ఏపీ మళ్ళించుకుంటె, బిఆర్ఎస్ చోద్యం చూస్తూ దొంగచాటుగా సహకరించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే బిఆర్ఎస్ నేతలు ఓర్వ లేకపోతున్నారన్నారు. కాళేశ్వరం కూలీ పనికి రాకుండా పోయిన గత వాన కాలంలో రాష్ట్రంలోని రైతులు 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించింది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు లక్ష కోట్ల అవినీతిలో ప్రధాన కారకుడు కేసీఆర్ అని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఫోన్ టాపింగ్ లు చేసి,బిఆర్ఎస్ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, కేటీఆర్ లాగా పశువులు కూడా ప్రవర్తించవు అని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.



ఎమ్మెల్యే జిఎంఆర్

# మంత్రి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**ఆత్మకూర్ జూలై 7, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆత్మకూరు మండలంలో రాష్ట్ర ప్రస్తుత శాఖ మంత్రివర్యులు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజలు నిర్వహిస్తున్నట్లుగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు వెల్లడించారు ఈ మేరకు వారు సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పరిధిలోని పలు వార్డులలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల సూచనలతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సకాలంలో పూర్తి చేసుకుంటేనే ఇంటి బిల్లులు చెల్లిస్తారని వారు పేర్కొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర మంత్రివర్యులు కృతనిచ్చేయంతో ఉన్నారని అందులో భాగంగానే నియోజకవర్గానికి మరో అదనంగా 3000 ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకురానున్నట్లుగా వారు తెలిపారు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలో గత మూడు నెలలగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పట్ల ప్రతిపక్ష పార్టీలు అవసరమైన రాద్ధాంతాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వారు ఆరోపించారు . ఉమ్మడి ఆత్మకూరు మండలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో పాటుగా అమరచింత ఆత్మకూరు మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా 15 కోట్ల చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర మంత్రి చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.



భూమి పూజ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి వామపక్ష నేతల పిలుపు

**ఆత్మకూర్ జూలై 7, ప్రభాతవార్త:** కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు నిరసిస్తూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ వామపక్ష నేతలు పిలుపునిచ్చారు ఈ మేరకు సోమవారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినానికి బదులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూకుమ్మడిగా కార్మికులపై యుద్ధం ప్రకటిస్తూ 10 గంటల పని దినాల గోపిచడాన్ని కార్మిక వర్గం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు ఇప్పటికే నాలుగు లేబర్ కోడి విధానాల మూలంగా దేశవ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికుల పాలిట గుదిబండగా మారడమే కాకుండా కార్మికుల బతుకులు చిన్నాభిన్నం చేస్తున్నాయని అందులో భాగంగానే మునిగే నక్క పై తాటికాయ పడ్డ చిందంగా ఎనిమిది గంటల పని దినానికి బదులుగా 10:00గా పెంచడాన్ని దేశవ్యాప్తంగా కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ 9వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినటువంటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు విలేకరుల సమావేశంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల నాయకులు ప్రసాద్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం 84 బదులుగా 10 గంటలుగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసినటువంటి 20082 జీవపుత్రులను వామపక్ష పార్టీల నాయకులు దగ్ధం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు ప్రసాద్

# ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరం...

**- లయన్స్‌మాజీ గవర్నర్, అడ్వైసరీ బోర్డు మెంబర్ సూరంపల్లి రాధాకృష్ణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 7 ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల సరైన జాగ్రతలు తీసుకొని ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ అన్నారు. లయన్స్ సేవా వారోత్సవాల సందర్భంగా నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మధుమేహ వ్యాధి పరీక్ష శిబిరాన్ని అయన ప్రారంభించారు. కరోనా అనంతరం చాలా సంఖ్యలో ఆకస్మాతుగా అనారోగ్యం బారిన పడుతున్నారని, ప్రతీ రోజునడక,వ్యాయామంతోపాటు సరైన ఆహారం తీసుకుంటూ, తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆనందకరమైన జీవితం గడపాలని అన్నారు. లయన్స్ మాజీ అధ్యక్షులు లక్ష్మినరసింహ గౌడ్, సత్య సాయి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కిషోర్ వాకింగ్‌గు వచ్చిన సుమారు 200 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శి సురేష్ కుమార్, డిస్ట్రిక్ట్ మెంబెర్ షిప్ కో ఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్, డిస్ట్రిక్ట్ జాయింట్ కాబినెట్ సెక్రటరీ రాజవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.




వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**బీఆర్ఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే ఆల**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, జూలై 7, ప్రభాతవార్త:** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నాయకులకు సూచించారు. సోమవారం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో ఆల క్యాంపు కార్యాలయంలో కౌకుంట్ల మండల బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ రాబోయే సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం చేజిక్కించుకునేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులే పార్టీకి కొండంత బలమని పేర్కొన్నారు. మరో రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని, ఇందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## భూత్పూర్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**భూత్పూర్, జూలై 7, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, గడ్డం రాములు, గడ్డం యాదయ్య, మండి రాము, మ్యాతరి రాము, గడ్డం యాదయ్య(జగన్) తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నేత బోరింగ్ నర్సింహులు

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**ఊట్కూరు జూలై 7 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలోని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కాంప్లెక్స్ ద గ్గర జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఎంఆర్‌పిఎస్ ఊ ట్కూర్ మండల ఇంచార్జ్ కొక్కుశంకర్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఏబిసిడివర్గీకరణ ఉద్యమం చేయడం ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేదలకు ఆరోగ్యశ్రీ విక లాంగుల హక్కుల పోరాటం కోసం ఎంతో పోరాటం చేయడం జరిగింది. అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ పుట్టినరోజు సంద ర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఎంఆర్‌పిఎస్ నాయకులు నారాయణ, తిమ్మప్ప, నర్సింలుభరత్, సాయిలు, కన్న శంకర్ దళిత సంఘాల నాయకులు, యువకులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి అధ్యక్షుడిని కలిసిన నాయకులు

**మానవపాడు, జూలై 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రామచందర్‌రావుని హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో సోమవారం అలంపూర్ మండల బిజెపి అధ్యక్షులు గొంగళ్ళ ఈశ్వర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

**దామరగిద్ద, జూలై 7 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఖాజమియా బర్ల ఆనంద్, జీకే వెంకటప్ప, లక్ష్మణ్, శ్రీనివాస్, బక్క వెంకటప్ప, సంగుల వెంకటప్ప, నీలి మాణిక్యప్ప, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**వికలాంగుల పెన్షన్‌కు సూత్రధారి మందకృష్ణ మాదిగ**

**మందకృష్ణ మాదిగ ఉద్యమ**

**ఫలితాలు భావితరాలకు బంగారు బాటలు**

**ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ**

**వనపర్తి, జూలై 7 ప్రభాతవార్త :** వికలాంగుల పెన్షన్ సూత్రధారి మందకృష్ణ మాదిగ అని ఎంవిఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ పేర్కొన్నారు. సోమవారం మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో మాత శిశు సంరక్షణ కేంద్రంలో ప్రసవం అయిన స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ జన్మధన్యమైందని, ఎందుకంటే తాను 31 సంవత్సరాలుగా ఎస్సీల్లో ఉన్నటువంటి 59కులాలకు సమాన న్యాయం చేకూర్చుటకు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై తన నిరంతర ఉద్యమాల ద్వారా ఒత్తిడి పెంచి ఎస్సీలలో వర్గీకరణ సాధించాడని, తద్వారా అత్యధికంగా ఉన్నటువంటి మాదిగలకు 15 రిజర్వేషన్లలో 9 సాధించాడు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ల జీవోను సాధించడం ద్వారా ఈనాడు అనేక మంది ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు గజిటెడ్ ఉద్యోగులుగా పదోన్నతులు పొందారని, వికలాంగులు, వృద్ధులు వితంతువులకు పెన్షన్లు 500 నుండి నేడు 2000, నుండి 4000 వరకు పొందుతున్నారు, అదేవిధంగా ఈ సమాజంలో ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలతో పాటు బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు ఆరోగ్యశ్రీ పథకం సాధించుట ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా పేదల సంక్షేమమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ పని చేస్తారని ఆకాంక్షించారు. పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. బి. బంగారయ్య, కేశపాగ కేశవులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సిరీన్ కుమార్ ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



బాలింతలకు అయిన వారికి పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

